పాఠశాలల పరిశుభ్రత ఎలా !

- మూడేళ్ల క్రితం స్కావెంజర్ల తొలగింపు
- పట్టించుకోని పంచాయతీ పాలకవర్గాలు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ పదేళ్లగా అటెండర్ల నియామకాలు చేపట్టడం లేదు. తాత్కాలికంగా నియమించినటువంటి స్కావెంజర్లను కూడా మూడేళ్ల క్రితం తొలగించింది. పాఠశాలలను శుభ్రం చేసే బాధ్యతలను గ్రామ పంచాయతీ కార్మికులకు అప్పగించింది. కానీ మండలంలో పంచాయతీ సిబ్బంది అంతంత మాత్రమే పనులు చేస్తున్నారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అపరిశుభ్రంగా పాఠశాలలు

మండలంలో 54 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. సుమారు 3200మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 54 స్కావెంజర్లు ఉండగా ప్రభుత్వ మూడేళ్ల క్రితం తొలగిచింది. పాఠశాలను శుభ్రం చేసే బాధ్యతలను గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం అప్పగించింది. కానీ పంచాయతీ సిబ్బంది పూర్తి స్థాయిలో పనులు చేయడం లేదు. మండలంలో ఏ ఒక్క పాఠశాలలో కూడా సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని పలువురు ప్రధానోపాధ్యాయులు అంటున్నారు. దీంతో నిర్వాహణ సక్రమంగా లేక ప్రభుత్వ బడులు అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి.



చీదెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

ఉపాధ్యాయులకు ఇబ్బందులు..

పాఠశాలల్లో స్కావెంజర్లు లేకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలల్లో తాగునీరు తెచ్చేవారు, బెల్లు కొట్టేవారు, తరగతి గదులను శుభ్రం చేసేవారు కరువయ్యారు. మండలంలో అనంతారం, పెన్‌పహాడ్, అనాజిపురం పాఠశాలల్లో మాత్రమే ప్రభుత్వ అటెండర్లు ఉన్నారు. పారిశుద్ధ్య కార్మికులు అప్పుడప్పుడు కేవలం పాఠశాల ఆవరణలో మాత్రమే ఉదయం సమయంలో శుభ్రం చేసి వెళ్తున్నారని ఉపాధ్యాయులు అంటున్నారు. తరగతి గదుల్లో శుభ్రం చేయడం లేదని వాపోతున్నారు. దీంతో విద్యార్థులు సైతం ఇబ్బందులు పడుతున్నారు.

స్కావెంజర్లను నియమించాలి



స్కావెంజర్లను తొలగించడంతో బడులను శుభ్రపర్చేవారు కరువయ్యారు. గ్రామ పంచాయతీ సిబ్బంది కొరత, పనిభారం ఉంది. పరిశుభ్రత బాధ్యత గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు అప్పగించినప్పటికీ వారు పట్టించుకోవడం లేదు. దీంతో ఉపాధ్యాయులకు అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వెంటనే స్కావెంజర్లను నియమించాలి.

– వస్రాం, ఉపాధ్యాయ సంఘం నాయకుడు

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తుంగతుర్తి : అన్నివర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన వైద్యారోగ్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణ దిశగా తీసుకెళ్లేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు, వంద పడకల ఆస్పత్రులను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, అమ్మఒడి, కంటి వెలుగు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజారోగ్యమే ధ్యేయంగా 19జిల్లాల్లో డయాగ్నస్టిక్ కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. త్వరలో నియోజకవర్గంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, తుంగతుర్తిలో 100 ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషియన్ కిట్లు, ఆశ వర్కర్లు యూనిఫాంలను పంపిణీ చేశారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబర్చిన డాక్టర్లు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. మొదటగా మండల కేంద్రంలో బతుకమ్మలతో ర్యాలీ నిర్వహించి, ఏకవిగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ రజాక్, జిల్లా వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ వెంకటరమణ, ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, తహసీల్దార్లు, డాక్టర్లు, ఎంపీడీఓలు, ఆశలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



తుంగతుర్తి : మహిళలకు న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

సమస్యలు పరిష్కరించాలి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ డిమాండ్ చేశారు. పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో అనేక వార్డుల్లో మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ముఖ్యంగా 18వ వార్డు శాంతినగర్‌లో పైపులైన్ పగిలి, తీసిన గుంటలు పూడ్చకపోవడంతో పది రోజుల నుంచి నీళ్లు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అదేవిధంగా తాళ్లగడ్డ, ఇందిరమ్మ కాలనీ తదితర కాలనీల్లో నీళ్లు రాక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ కోశాధికారి వీరబాబు, జిల్లా నాయకులు వాజీదు, జీవన్, పాల్గొన్నారు



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : దశాబ్ది ఉత్సవాల పేరుతో సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పదేళ్లు అవుతున్న సందర్భంగా తెలంగాణలో అభివృద్ధి జరిగిందనే పేరుతో దశాబ్ది ఉత్సవాలను కోట్లాది రూపాయలు ఖర్చుతో నిర్వహించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. నీళ్లు నిధులు నియామకాలను గాలికి వదిలేసి కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ ప్రజా సంపదను దోచుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచుటకు కనీస వేతనాలను ఎందుకు అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కుణుకుంట్ల సైదులు, జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, వామాలి ఫెడరేషన్ జిల్లా నాయకులు ఒగ్గు వెంకన్న, బండి రవి, తదితరులు పాల్గొన్నారు.

మహారాజగోపుర నిర్మాణ పనులు ప్రారంభం

అర్వపల్లి : జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో మహారాజగోపుర నిర్మాణాన్ని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తన సొంత ఖర్చులతో నిర్మిస్తున్నారు. అయితే రూ. 1.30కోట్ల వ్యయంతో ఈ మహారాజగోపుర నిర్మాణం మొదలైంది. గతేడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చిన మంత్రి తన సొంత ఖర్చులతో మహారాజ గోపురాన్ని నిర్మిస్తానని ప్రకటించారు. ఈ మేరకు పనులు ప్రారంభించారు. కాగా ఈ పనులను మంత్రి తండ్రి గుంటకండ్ల రామచంద్రారెడ్డి పర్యవేక్షిస్తున్నారు.



ప్రారంభమైన మహారాజ గోపుర నిర్మాణ పనులు

పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం

నాగారం : నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన ఒకటో తరగతి విద్యార్థులతో ఉపాధ్యాయులు సామూహిక అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ చిప్పలపల్లి మల్లేష్, ప్రధానోపాధ్యాయులు వర్దెల్లి మల్లయ్య, ఉపాధ్యాయులు వెంకటమల్లు, రవీనా, వీరేష్, సీఆర్పీ హరిప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని అన్నారం ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం గురువయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అలాగే మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మిర్యాల మధు, ఉపాధ్యాయులు రమేష్, కళమ్మ, పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : మాలిపురం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసాన్ని బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్‌భాస్కర్, చక్రునాయక్, అంజయ్య, అజయ్‌కుమార్, భాస్కర్‌రావు, చంద్రకళ, పద్మావతి పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. అర్వపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. 'మన ఊరు–మన బడి' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం తీర్చిదిద్దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.బాలునాయక్, సర్పంచ్ బి.సునీత రామలింగయ్య, ఎంపీటీసీ కె.పద్మశ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ కె.మల్లేష్, హెచ్ఎం ఎం.యాకలక్ష్మి, ఉపాధ్యాయులు వైవీ రావ్, బాలాజీ, రేణుక, కవిత, ఏడుకొండలు, పాల్గొన్నారు.



అర్వపల్లి : సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న జెడ్పీటీసీ, ఎంఈఓ



తిరుమలగిరి : మాలిపురంలో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు



నాగారం : ప్రాథమిక పాఠశాలలో..



తుంగతుర్తి : అన్నారం ప్రాథమిక పాఠశాలలో..

పద్మశాలీలకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించాలి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : వెనుకబడిన తరగతుల చేతి వృత్తిదారులకు ప్రభుత్వం అందిస్తామని ప్రకటించిన రూ.లక్ష ఆర్థిక సాయం అందజేసే కులాల జాబితాల్లో పద్మశాలీలను చేర్చాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఆప్పం శ్రీనివాస్‌రావు, చేనేత సహకారం సంఘం జిల్లా అధ్యక్షులు కడారి భిక్షంలు కోరారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏఓ శ్రీదేవికి వినతిపత్ర అందజేసి వారు మాట్లాడారు. రైతుల ఆత్మహత్యల తర్వాత స్థానం చేనేత కార్మికులదేనన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చేతి వృత్తుల వారికి రూ.లక్ష ఆర్థిక సాయం ఇస్తామని ప్రకటించిన 15కులాల్లో చేనేత వృత్తిని చేర్చకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చలమల్ల నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లే సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి యలగందుల సుదర్శన్ , జిల్లా సహాయ కార్యదర్శి దూలం నగేష్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మిరియాల గోపాలకిషన్, యువజన సంఘం అధ్యక్షుడు మిట్టకోల యుగంధర్, ప్రచార కార్యదర్శి పున్నా వెంకన్న పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు


రైతులకు బేడీలు వేయడం దారుణం

నూతనకల్ : రైతు ప్రభుత్వమని చెప్పుకునే పాలకులు రైతుల చేతులకు బేడీలు వేయడం దారుణమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ యాదాద్రి జిల్లా రాయగిరిలో ఆర్‌ఆర్‌ఆర్ రోడ్డు నిర్మాణ పనుల్లో భూములు కోల్పోతున్న రైతులు యాదాద్రి కలెక్టరేట్ కార్యాలయంలో నిరసన తెలుపుతున్న సమయంలో మంత్రికి తమ గోడును వినిపిద్దామని వెళ్లిన రైతులు వెళ్లగా మంత్రి వెళ్లిపోతుండడంతో మంత్రిని ఆపడానికి ప్రయత్నించిన రైతులపై పోలీసులు కేసులు పెట్టడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాద్‌రావు, అంజయ్య, ముత్యం ప్రసాద్, దేవరకొండ సాయి పాల్గొన్నారు

అక్రమ వెంచర్లలో హద్దురాళ్ల తొలగింపు

సూర్యాపేట : పట్టణంలో అనుమతి లేని వెంచర్లలో బుధవారం మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి ఆదేశాలతో సిబ్బంది హద్దు రాళ్లను తొలగించారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ, బేచిరాగ్ మాదారం, అంబేడ్కర్ నగర్, సుందరయ్యనగర్, గిరినగర్, రాయనిగూడెంలతో అనుమతి లేకుండా చేసిన లే అవుట్లలో హద్దురాళ్లను, రోడ్లను ధ్వంసం చేశారు.

కాంగ్రెస్‌లో చేరిన న్యాయవాది యుగేందర్



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రేవంత్‌రెడ్డి

తిరుమలగిరి (తుంగతుర్తి) : ప్రముఖ న్యాయవాది పత్రెపాటి యుగేందర్ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో బుధవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి యుగేందర్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సంకెపల్లి సుధీర్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు. యుగేంధర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.

హైదరాబాద్‌కు తరలిన సీఆర్పీలు

తుంగతుర్తి : సమగ్ర శిక్ష అభియాన్ పరిధిలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్(సీఆర్పీల) సమస్యల పరిష్కారానికి చేపట్టిన 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి బుధవారం మండలంలో పనిచేస్తున్న సీఆర్పీలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు మల్లయ్య, నరేష్, జ్యోతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని తంగెళ్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వర–సురమాంబ దేవాలయంలో బుధవారం విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించారు. గ్రామస్తులు దేవతామూర్తులకు బోనాలు సమర్పించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చి సమర్పించారు. అనంతరం దేవతామూర్తుల కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదె ఈశ్వరమ్మధర్మయ్య, ఉప సర్పంచ్ దేశగాని శ్రీనివాస్‌గౌడ్, అబ్బగాని భిక్షంగౌడ్, దేశగాని నర్సయ్యగౌడ్, కుక్కడపు నరేష్, మామిడి శ్రీనివాస్, కానుగ వీరస్వామి, పందుల సైదులు, పందుల వెంకన్న, మామిడి కోటేష్ పాల్గొన్నారు.

దైవభక్తితో మానసిక ప్రశాంతత

అర్వపల్లి : దైవభక్తితో మానసిక ప్రశాంతత లభిస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ చెప్పారు. మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన విశాలక్షి సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో బుధవారం విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, సర్పంచ్ దానం సుజాతయాదగిరి, ఎంపీటీసీ రాచకొండ గీత సురేష్, ఉపసర్పంచ్ కేసాని రామనర్సయ్య, బొద్దు రామలింగయ్య, గోసుల విజయ్, అర్వపల్లి దేవస్థాన చైర్మన్ సీహెచ్.విద్యాసాగర్, కె.లక్ష్మీనర్సు, యాదగిరి, నరేష్ పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : బోనాలతో వెళ్తున్న మహిళలు

కొమ్మాలలో..

జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కొమ్మాల లో నూతనంగా నిర్మించిన పార్వతీ సోమేశ్వరస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించి మహాకుంబాభిషేకం చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్, ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, సర్పంచ్ గంగదేరి వెంకటమ్మ, ఉపసర్పంచ్ కుంట్ల రేణుక, కోమటిపల్లి సర్పంచ్ జాల నర్సయ్య, బొద్దు రామలింగయ్య, మాదం వీరారెడ్డి, వీరభద్రం, సైదులు, గంగదేరి శ్రీనివాస్, భక్తులు, గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రో రైతు సేవా కేంద్రం డీలర్లకు అవగాహన సదస్సు

సూర్యాపేట రూరల్ : జిల్లా ఆగ్రో రైతు సేవా కేంద్రం డీలర్లకు వానాకాలం సీజన్ 2023పై అవగాహన సదస్సు, యాక్షన్ ప్లాన్(ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్, సీడ్స్, తెలంగాణ సిరి)పై బుధవారం మండల పరిధిలోని కేసారం రైతువేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి డి. రామారావు నాయక్ మాట్లాడుతూ ఆగ్రో రైతు సేవా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పరుగుమందులు రైతులు అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 1500 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ జానిమియా, జిల్లా టెక్నికల్ ఏడీఏ వేణుగోపాల్, ఏఓ టెక్నికల్ సునీత, ఏఈఓ ముత్తయ్య, టీఎస్ ఆగ్రో మల్లికార్జున్, శ్రీనివాస్, డీలర్లు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డీఏఓ రామారావు నాయక్

వ్యాయామంతో ఆరోగ్యానికి మేలు

- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

పెన్‌పహాడ్ : వ్యాయామంతో ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి పెన్‌పహాడ్ మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో జిమ్ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. సీఎస్ఆర్ నిధుల రూ. 10లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిమ్‌లో అనేక పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు జిమ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాం రెడ్డి, సర్పంచ్ దొంగరి సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, మీసాల రమణ, మామిడి అంజయ్య, తూముల ఇంద్రసేనారావు, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, మేకల శ్రీనివాస్, జగన్, రఫీ, వెంకన్న పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : దోసపహాడ్‌లో జిమ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సూర్యాపేట : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట మెడికల్ కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 120మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.44లక్షల53వేల విలువ గల చెక్కులను మంత్రి జగదీశ్‌రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 5,810 మంది లబ్ధిదారులకుగాను రూ.33కోట్ల 73లక్షలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నట్లు సర్పంచ్ దొంగరి సుధాకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దోసపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన మానస గురుకులంలో సీటు సాధించింది. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు హెచ్ఎం ఆచార్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు

సూర్యాపేట : ప్రైవేటు ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించినట్లు కలెక్టర్ వెంకట్రావు తెలిపారు. . తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రి పెద్ద ఎత్తున వస్తున్న పేషెంట్లకు అందిస్తున్న సేవలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు బస్తీ, పల్లె దవాఖనాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ శారదా దేవి, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళీధర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ వెంకట్రావ్

క్లుప్తంగా

వైద్య ఆరోగ్య దినోత్సవం



వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ముగ్గులు వేస్తున్న సిబ్బంది

అర్వపల్లి : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని కోడూరు పల్లె దవాఖానాలో వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దవాఖానాన్ని అందంగా అలంకరించి పూజలు చేసి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనంతుల సరస్వతి, ఆశ కార్యకర్తలు తండు నాగమ్మ, యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ - 4 పరీక్ష కేంద్రాల పరిశీలన

నూతనకల్ : జూలై 1న నిర్వహించే గ్రూప్ 4 పరీక్ష నిర్వహణకు కేంద్రాల ఏర్పాటు కోసం అధికారులు బుధవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఇందిరా మాట్లాడుతూ గ్రూప్ 4 పరీక్షా నిర్వాహణ కోసం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విజయమేరి ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహించడం కోసం పరిశీలన చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నోటు బుక్స్ పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రం గౌడ్, కార్యదర్శి ఐతె శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, రవీందర్, శ్రీనివాస్, బన్వరి నర్సయ్య, పద్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, సోమేష్, సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తిరుమలగిరి (తుంగతుర్తి) : తాటిపాముల గ్రామంలో తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిశోర్‌కుమార్ సీడీపీ నిధులు రూ.5 లక్షలతో ఫార్మేషన్ రోడ్డుకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కె.ప్రవీణ్, సోమయ్య, దయాయాదవ్, లింగయ్య, సురేష్, రమేష్, కాంతయ్య, మల్లేష్, యాదగిరి, మహేష్, సుధాకర్, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

చేగువేరా స్ఫూర్తితో ఉద్యమించాలి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : చే గువేరా స్ఫూర్తితో విద్యారంగా సమస్యలపై ఉద్యమించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు గోపగాని రవికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం చే గువేరా 95వ జయంతి వేడుకను స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు లక్ష్మణ్, నరేష్, వినయ్, సంజయ్, వంశీ, విష్ణు పాల్గొన్నారు.

స్టేట్ రెడ్ క్రాస్ డైరెక్టర్ అవార్డు అందజేత



అవార్డు అందుకుంటున్న బైరు వెంకన్న, ఇరిగి కోటేశ్వరి

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్, సూర్యాపేట జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఇరిగి కోటేశ్వరిలకు స్టేట్ రెడ్ క్రాస్ డైరెక్టర్ అవార్డును గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ అందజేశారు. బుధవారం రాజ్‌భవన్‌లో అత్యధిక రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసినందుకు గాను వారికి ఈ అవార్డులను అందజేశారు.

సిమెంట్ లారీ బోల్తా

చివ్వెంల(సూర్యాపేట) : అతి వేగంగా వస్తున్న సిమెంట్ లారీ అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటన మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్‌లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...నూతన్‌కల్ మండలం మాచినపల్లి గ్రామం నుంచి సూర్యాపేటకు వెళ్తున్న సిమెంట్ ట్యాంకర్ లారీ మధ్యలో వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్థంబాన్ని ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో విద్యుత్ వైర్లు తెగి రహదారిపై పడ్డాయి. ఆ సమయంలో ఎవరూ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. లారీలో ఉన్న డ్రైవర్ స్వల్ప గాలయలో బయటపడ్డాడు.